క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



చౌళూరు మధుమతిరెడ్డిని కలసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

హిందూపురం: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డిని ఆదివారం ఇటీవల కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరిన నాయకులు కలిశారు. చౌళూరులోని మధుమతిరెడ్డి నివాసంలో ప్రచారంపై వైఎస్సార్‌సీపీ నాయకులు బాలాజీ మనోహర్, ఆదిమూర్తి, అమానుల్లా, చిలమత్తూరు, లేపాక్షి, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి చర్చించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

నేడు ఎన్నికల ప్రచారం

మడకశిర: పట్టణంలోని 4, 7వ వార్డుల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, ఈరలక్కప్ప తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, పార్టీ ప్రముఖులు కూడా పాల్గొంటారన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు



అపస్మారకస్థితిలో ఉన్న నాగరాజు

లేపాక్షి: మండలంలోని చోళసముద్రం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో హిందూపురానికి చెందిన నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న నాగరాజు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన నాగరాజును హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నేడు హోం ఓటింగ్

మడకశిర: నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు ఆర్‌ఓ గౌరీశంకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, దివ్యాంగుల ఓటర్ల కోసం హోం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 306 మంది ఓటర్లు హోం ఓటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు.


గడప గడపలో హామీ తీసుకోండి



వైఎస్సార్సీపీలోకి చేరిన వారితో వేణురెడ్డి తదితరులు

చిలమత్తూరు: గత ఎన్నికలకు ముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చి మాట నిలుపుకున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఓటు వేస్తామన్న హామీ తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం శెట్టిపల్లి పంచాయితీలోని కమ్మయ్యగారిపల్లికి చెందిన నరేంద్రకుమార్‌కు టీడీపీ నేతలు బలవంతంగా పార్టీ కండువా కప్పగా, వేణురెడ్డి సమక్షంలో ఆదివారం తిరిగి వైఎస్సార్సీపీలో చేరారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు



ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

హిందూపురం టౌన్: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆదివారం తొలి ఓటు పడింది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హోం ఓటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆదివారం హిందూపురం నియోజకవర్గానికి చెందిన 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హిందూపురం నియోజకవర్గం నుంచి మొత్తం 73 మంది హోం ఓటింగ్‌కు ఆమోదం తెలిపారు. వీరిలో ఆదివారం 71 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఇద్దరు మృతి చెందినట్లుగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

బాలయ్యకు ఓటమి భయం !

- హిందూపురంలో సీఎం జగన్ సభ గ్రాండ్ సక్సెస్
- నూతనోత్సాహంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- దిక్కుతోచనిస్థితిలో తెలుగు తమ్ముళ్లు
- మళ్లీ సర్వేలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ!



హిందూపురంలో శనివారం జరిగిన సీఎం జగన్ ప్రచార సభకు వేలాదిగా తరలివచ్చిన జనం

హిందూపురం అర్బన్: హిందూపురంలో శనివారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ గ్రాండ్ సక్సెస్ అయింది. మండు టెండలోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో అంబేడ్కర్ సర్కిల్ ఇసుక వేస్తే రాలనంత జనంతో నిండిపోయింది. పురం వీధులన్నీ జగన్నినాదంతో మార్మోగడంతో టీడీపీకి ఓటమి భయం పట్టుకుంది. టీడీపీ నాయకులు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా హిందూపురంలో ఏదో జరుగుతోందని ఎమ్మెల్యే బాలకృష్ణ అనుకుంటున్నారట. అందుకే వెంటనే కొందరు తమ్ముళ్లను పురమాయించి వెంటనే సర్వే చేయించుకుంటున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యే బాలకృష్ణతో పాటు ఆయన సతీమణి వసుంధర, కుమార్తెలు ప్రచారం చేస్తున్నా పెద్దగా స్పందన రావడం లేదని మదన పడుతున్నారని అంటున్నారు.

వైఎస్సార్‌సీపీకే జై కొడుతున్న జనం

సీఎం వైఎస్ జగన్ సభకు మహిళలు, మైనార్టీలు, క్రైస్తవులు పెద్ద ఎత్తున జన నీరాజనాలు పలకడాన్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఈసారి బాలయ్యకు ఓటమి తప్పదన్న సంకేతాలతో తాయిలాలతో ఇతర పార్టీల్లోని ముఖ్యనాయకులను తమ వైపు తిప్పుకునేందుకు యత్నిస్తున్నారన్న విమర్శలున్నాయి. వార్డు మెంబర్ మొదలు ఎంపీటీసీ, సర్పంచ్, జెడ్పీటీసీలకు పెద్ద మొత్తంలో ముట్టచెబుతూ తమ వైపునకు లాక్కొంటున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఓటర్లు మాత్రం వైఎస్సార్‌సీపీకే జై కొడుతుండటం టీడీపీ శ్రేణులకు మింగుడు పడటం లేదంటున్నారు. లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో చేసేది లేక ఒక్కొక్కరికి రూ.500 ఇచ్చి ప్రచారాలకు తీసుకెళ్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఆయా మండలాల్లో వారిని ఏర్పాటు చేసేందుకే కొంత మంది టీమ్‌లుగా ఏర్పడినట్లు చెబుతున్నారు.

ఓటర్లను ఆకర్షించేందుకు ఎత్తులు

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా టీఎస్.దీపిక, శాంతమ్మ జోరుగా ప్రచారం చేస్తున్నారు. హిందూపురం పట్టణంలో 1.29 లక్షలు ఓటర్లు ఉండగా రూరల్, లేపాక్షి చిలమత్తూరు మండలాల్లో 1.20 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఏ కులం ఓటర్లు ఎంత మంది ఉన్నారు? వారిలో ఎవరు ఏ పార్టీ మద్దతుగా నిలిచే అవకాశం ఉంది? ఓటర్లను ఆకర్షించేందుకు తక్షణంగా ఏం చేయాలన్న చర్చ టీడీపీలో సాగుతోందని చెబుతున్నారు.

వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హిందూపురంలో నిర్వహించిన ప్రచార సభ విజయవంతంకావడంతో ఆ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. సోమవారం నుంచి పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ ప్రచారాలకు శ్రీకారం చుట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. 'పురం' కోటపై ఈసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అగ్నికి ఆహుతైన మామిడి, టేకు చెట్లు

- రూ.2 లక్షల నష్టం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక దళం

పావగడ: తాలూకాలోని బళ్లారి ప్రధాన రహదారిలోని వీరమ్మనహళ్లి గేటు సమీపంలో ఉన్న మామిడి తోట వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అయితే ఆదివారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరడంతో మంటలు మామిడి, టేకు చెట్లకు వ్యాపించాయి. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే రైతు రవిప్రసాద్ స్థానిక అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సకాలంలో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేయడంతో భారీ నష్టం తప్పింది. బాధిత రైతు రవిప్రసాద్ మాట్లాడుతూ రెండెకరాల పొలంలో మామిడి, టేకు చెట్లు పెట్టుకున్నానని, పంట చేతి కొస్తున్న సమయంలో మామిడి చెట్లు దగ్ధమై సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

'పురం' రూపురేఖలు మారుస్తాం



హిందూపురం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, చిత్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: కుల, మత, రాజకీయాలకు అతీతంగా, అవినీతికి తావులేకుండా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు తలెత్తుకు తిరిగే పరిస్థితిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు. అలాంటి నాయకుడిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక విజ్ఞప్తి చేశారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని 23, 26వ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ ఆయూబ్‌తో కలిసి వారు ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ మాట మీద నిలబడే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. అధికారం కోసం ఎన్ని అబద్ధాలైన ఆడతాడనే విషయం ప్రజలకు తెలుసన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఎన్నికల వరకే హిందూపురంలో ఉంటారని, తరువాత ఇక్కడ కనిపించరన్నారు. హిందూపురాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రంలో అగ్ని ప్రమాదం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

హిందూపురం అర్బన్: పట్టణంలోని రహమత్‌పూర్ సమీపంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఉన్న చెత్తలో ఎవరో బీడీ, సిగరేట్ తాగి వేయడంతో ఆదివారం మధ్యాహ్నం చెత్త అంటుకుంది. మంటలు అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలోకి వ్యాపించాయి. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు వచ్చి మంటలు అదుపు చేశారు. అగ్నిమాపకశాఖ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ రూ.5 వేల వరకు నష్టం జరిగిందన్నారు.

టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి



హెచ్‌టీ వద్రహట్టిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

- ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

రొళ్ల: 'రాజకీయ స్వలాభం కోసం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఎన్ని అబద్ధపు హామీలైనా ఇస్తారు. అయితే ప్రజలు వాటిని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉంది. టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి' అని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మల్లినమడుగు పంచాయతీ పరిధిలోని మల్లినమడుగు, కాల్వేపల్లి, హెచ్‌టీ వద్రహట్టి, హెచ్‌టీ హళ్లి, హొసగొల్లహట్టి, దొడ్డేరి పంచాయతీ పరిధిలోని పి.బండ కాలనీ, పిల్లిగుండ్లు, పి.చెక్‌పోస్టు, పి.గొల్లహట్టి, రంగనపల్లి, వెంకటంపల్లి, కొత్తపల్లి, దొడ్డేరి, హులికుంట పంచాయతీలో కె.గొల్లహట్టి, జీబీ హళ్లి, నసేపల్లి, నసేపల్లిగొల్లహట్టి, రొళ్ల పంచాయతీ పరిధిలోని తూఖినకుంట, మణిపురం, ఆవినకుంట, ఆర్.వద్రహట్టి, హెచ్‌ఎం పల్లి, రొళ్ల కొండ, రొళ్ల పట్టణంతో పాటు మారుతీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిన మంచిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. ప్రతి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లబ్ధి చేకూర్చారని చెప్పారు.

చంద్రబాబువి బూటకపు హామీలు

2014 ఎన్నికలకు ముందు బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక జనసేన, బీజేపీతో పార్టీలతో కుమ్మక్కై ఎన్నికలకు వెళ్తుండటం సిగ్గుచేటన్నారు. టీడీపీకి ఓటు వేస్తే కేవలం గ్రామాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు మాత్రమే బాగుపడతారన్నారు. అదే వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే ప్రతి కుటుంబం బాగు పడుతుందని చెప్పారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ను నమ్మేస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ నళిని, తాలూకా ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడు, డైరెక్టర్ నేత్రావతి, పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, ఎంపీపీ కవిత, వైఎస్ ఎంపీపీలు రత్నమ్మ, నాగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష్, తాలూకా జేసీఎస్ బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, సర్పంచులు రామలక్ష్మమ్మ, శారదమ్మ, అనిత, కరియమ్మ, సదాశివప్ప, ప్రకాష్, ఎంపీటీలు జగదీష్, లింగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్లు లోకేష్, కేటీ నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, వైస్ సర్పంచులు రాజు, సీఎం ఘట్ట రవి, రవికుమార్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు విజయరంగేగౌడు, నగేష్‌రంగారెడ్డి, ప్రసన్నకుమార్, కాంతరాజు, మంజునాథ్, బసవరాజు, శశికుమార్, మను, ముద్దారెడ్డి, ఎంజీ యంజారప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రొళ్ల: మండల పరిధిలోని దొడ్డేరి, కాకి, జీబీ హళ్లి, వన్నారనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన గోపాలప్ప, కాంతప్ప, లక్ష్మీకాంత్, గోపాలప్ప తదితరులు వారి అనుచరులతో కలిసి ఆదివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కండువాను వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి



మడకశిరలో జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర: రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు వైఎస్ జగన్ హయాంలోనే న్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. శనివారం రాత్రి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఈరలక్కప్ప ఆర్యవైశ్యులతో సమావేశమయ్యారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, ఏడీసీసీ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప తదితరులు పాల్గొన్నారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదవాడైన తనకు టికెట్ ఇచ్చారని, ఆర్యవైశ్యులు తనకు మద్దతు తెలపాలన్నారు. ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ కూడా ఆర్యవైశ్యుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఏఎస్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం



గౌడనహళ్లిలో టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి



కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న గుడ్డంపల్లి వేణురెడ్డి

హిందూపురం: హిందూపురం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ఒక్క వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాలాజీ మనోహర్, ఆదిమూర్తి, అమానుల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రెసిడెంట్ రామాంజినేయులు, లేపాక్షి మండల అధ్యక్షుడు గంగాధరప్ప, డీసీసీ కార్యదర్శి దాసన్నలు.. వేణురెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ చాంద్‌బాషా, షావలి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

13వ వార్డులో ప్రచారం...

పట్టణంలోని 13వ వార్డులో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆదివారం ప్రచారం చేశారు. ఎస్.సడ్లపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రణయ్‌రెడ్డి, శబరీష్‌రెడ్డి నివాసానికి వెళ్లి వార్డులో ఎన్నికల ప్రచారంపై చర్చించారు.

గుడిబండ: మండల పరిధిలోని రాళ్లపల్లిలో టీడీపీకి చెందిన దాదాపు 25 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ వారందరికీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా టీడీపీలో ఉన్నా సరైన గుర్తింపు రాలేదన్నారు. జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమనే పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ శివకుమార్, ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ గిరిధర్, గుడిబండ మేజర్ పంచాయితీ సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ సభ్యుడు సురేష్, నాయకులు పుట్టబసప్ప, అనంతరాజు, క్రిష్టప్ప, ఈరాలప్ప, డీలర్ మంజునాథ్ పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని జమ్మానిపల్లి, తురుకువాండ్లపల్లి గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆదివారం గౌడనహళ్లిలో సర్పంచ్ పుట్టమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సరోజమ్మ, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజ్‌గౌడ్, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఆనందరంగారెడ్డి, సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. సీనియర్ టీడీపీ నాయకులు డీలర్ల సంఘం మాజీ అధ్యక్షులు ఎస్‌ఎం క్రిష్టప్ప, మాజీ మైనార్టీ సంఘం అధ్యక్షుడు నజీర్‌బేగ్, బూత్ ఇన్‌చార్జ్ జాబివుల్లా, పీఎన్ ప్రకాష్, నరసింహారెడ్డి, నూరుల్లాసాబ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలకృష్ణ, టైలర్ తిరుమలప్ప, టీ రామాంజినేయులు, ఎం అంజినేయులు, రవికాంత్, ఖాజా హుస్సేన్, ఎన్ హరీష్, వారి అనుచరులకు కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర యువజన విభాగం సభ్యుడు సురేష్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ల నాగేంద్రయాదవ్, తిమ్మప్ప, రామలింగప్ప, హనుమంతరాయప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



గుడిబండ: పార్టీలో చేరిన వారితో శివకుమార్, యంజారేగౌడ్

జోరుగా ఎన్నికల ప్రచారం



అగళి: ప్రచారంలో పాల్గొన్న దళితులు



గుడిబండ: ప్రచారం నిర్వహిస్తున్న దళిత నాయకులు, కార్యకర్తలు



16వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

అగళి: మండల పరిధిలోని హళ్లికెర, నరసబుంది, రామనపల్లి, అగళి దళితవాడలో ఆదివారం దళితులు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే దళితులకు గౌరవం లభించిందన్నారు. మంచి చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుడిబండ జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, మధూడి సర్పంచ్ శివకుమార్, అగళి సర్పంచ్ భర్త హనుమదరాయప్ప, పీ బ్యాడెగర సర్పంచ్ తనయుడు మధు , రాయుడు, లింగరాజు, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల పరిధిలోని మోరబాగల్, నాచేపల్లి, వీరజ్జిపల్లి, ముత్తుకూరు గ్రామాల్లో దళిత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుడ్డదహళ్లి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మడకశిర: వచ్చే ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌కు మళ్లీ పట్టం కట్టాలని కోరారు. పట్టణంలోని 16వ వార్డులో వారు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, ఈరలక్కప్ప తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో హామీలు గుప్పించడం, అధికారంలోకి రాగానే హామీలను పట్టించుకోకపోవడం చంద్రబాబు నైజమని విమర్శించారు. ప్రజలు చంద్రబాబు మాయమాటలకు మోసపోవద్దన్నారు. పట్టణ కన్వీనర్ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ సతీష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు క్రిష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని హులికుంట, కేజీ గుట్ట, హొట్టిబెట్ట, భాజయ్యపాళ్యం, వన్నారనపల్లి తదితర గ్రామాల ఎస్సీ కాలనీల్లో వైఎస్సార్‌సీపీ దళిత, గిరిజన దండోరా ఆధ్వర్యంలో గుడిబండ జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, నాయకుడు బీహెచ్ రాయుడు, సీనియర్ నాయకుడు యర్రగుంటప్ప తదితరులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గోవిందప్ప, యర్రగుంటప్ప, తిప్పేస్వామి, పరమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.